క్లుప్తంగా

షాదీఖానా నిర్మాణ పనులు పరిశీలన

కల్లూరు: కల్లూరులోని జామియా మసీదు వద్ద రూ.75 లక్షలతో నిర్మిస్తున్న షాదీఖానా పనులను మంగళవారం జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమూదీ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, శుభకార్యాలు, సమావేశాలకు అనుకూలంగా ఉండేలా విశాలంగా నిర్మించాలని ఆయన సూచించారు. మూడు నెలల్లోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అలీ, మసీద్ కమిటీ సదర్ ఎం.డీ.హనీఫ్, ఎస్‌కే.ఇమాం, ఎండీ.ఇస్మాయిల్, ఎస్.కే.కమ్లి, సయ్యద్ ఇషాక్, పీఆర్ ఏఈ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బియ్యం వేలం వాయిదా

కల్లూరు రూరల్: గతంలో జప్తు చేసిన రేషన్ బియ్యాన్ని వేలం వేయాల్సి ఉండగా, వాయిదా పడింది. ఈ మేరకు 927 క్వింటాళ్ల బియ్యాన్ని మంగళవారం జిల్లా సివిల్ సప్లయీస్ అధికారి శ్రీలత ఆధ్వర్యాన వేలం వేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అయితే, వేలంలో ఇద్దరే పాల్గొనడం, అందులో ఒకరు అనర్హులు కావడంతో వేలాన్ని వేయిదా వేశామని, మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తర్వాత వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ ఖాజా మొహినుద్దీన్ పాల్గొన్నారు.

కోర్టు భవన నిర్మాణం చేపట్టాలని వినతి

మధిర: మధిర నూతన కోర్టు భవన నిర్మాణాన్ని చేపట్టేవిధంగా అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, ఖమ్మం జిల్లా పోర్టు ఫోలియో జడ్జి కె.లక్ష్మణ్‌కు న్యాయవాదులు మంగళవారం ఖమ్మంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కట్టా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు రూ.21 కోట్లు నిధులు మంజూరు చేసినా ఇప్పటివరకు పనులు చేపట్టలేదన్నారు. న్యాయవాదులు నెల్లూరు రవికుమార్, నంబూరి జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఏఎంసీ కార్యదర్శి

మధిర: మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శిగా కూర చంద్రశేఖర్ మంగళవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయనకు అభినందనలు తెలిపిన వారిలో మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ దినేష్ కుమార్, అసిస్టెంట్ సూపర్‌వైజర్ జగదీష్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

తమ్మినేని పరామర్శ

ముదిగొండ: సీపీఎం నాయకుడు టీఎస్ కల్యాణ్ తండ్రి రాయబారపు శేషయ్య సోమవారం రాత్రి పమ్మిలో మృతి చెందగా ఆయన మృతదేహాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, బండి రమేష్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వాసిరెడ్డి వరప్రసాద్, వెంకయ్య, బీఎస్పీ జిల్లా కార్యదర్శి పీసీ వీరస్వామి ఉన్నారు.

'ముదిరాజ్' ఉపాధ్యక్షుడిగా సీతారాములు

ఏన్కూరు: తెలంగాణ మన ముదిరాజ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని తూతకలింగన్నపేట గ్రామానికి చెందిన చింతనబోయిన సీతారాములు ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ.. ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

గొర్రెల యూనిట్లు పంపిణీ

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో రెండోవిడత గొర్రెల పంపిణీలో భాగంగా మంగళవారం లబ్ధిదారులకు ఆరు గొర్రెల యూనిట్లను సర్పంచ్ చెట్టుమాల రేణుక, పశువైద్యాధికారిణి సాహిత్య పంపిణీ చేశారు. పశువైద్యాధికారి గంగాధర్, వెటర్నరీ అసిస్టెంట్ లాల్‌బి, గొర్రెల సంఘం సొసైటీ అధ్యక్షుడు సాంబయ్య పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

మధిర: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఖమ్మంపాడు గ్రామంలో మంగళవారం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి స్థానిక మసీదు సెంటర్‌లో నిరసన చేపట్టారు. నాయకులు మద్దాల ప్రభాకర్ బాదినేని వెంకట నరసయ్య, వడిత్య లాల్, షేక్ సైదులు, రహీం, వెంకటేశ్వరరావు, తిలక్ పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, ఎర్రుపాలెం, మీనవోలు, నర్సింహాపురం గ్రామాల్లో సీపీఎం నాయకులు కరపత్రాల ప్రచారం నిర్వహించారు. మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, నాయకులు గామాసు జోగయ్య, షేక్ నాగుల్‌మీరా, రామిశెట్టి సురేష్, గొల్లపూడి కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, హనుమంతరావు, జానీ, పుల్లయ్య, వీరాంజనేయులు, అంకాలరావు, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి పాఠాలు బోధించారు. ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని, సర్వేపల్లి సేవల్ని కొనియాడారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలో సర్వేపల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మట్టా దయానంద్


మధిర: మాట్లాడుతున్న భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి


వైరా: వాణీ వివేకానంద పాఠశాలలో సర్వేపల్లి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


చింతకాని: ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు


తల్లాడ: ఎంఈఓ దామోదర ప్రసాద్‌కు సన్మానం..


ఏన్కూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..


కల్లూరు: మాట్లాడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు


ఎర్రుపాలెం: ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంపీపీ శిరీష, జెడ్పీటీసీ కవిత


కారేపల్లి: కస్తూర్బాలో..


సత్తుపల్లిరూరల్: రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


బోనకల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


ముదిగొండ: ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సునీతకు సన్మానం


వైరారూరల్: గన్నవరం జెడ్పీహెచ్ఎస్‌లో..


వేంసూరు: ఎంఈఓ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, అధికారులు

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి


మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఏన్కూరు: ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను ఉచిత పథకాల పెట్టి ప్రలోభాలకు గురి చేస్తుందన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ఇప్పటి వరకు హామీ నేరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్య వీరభద్రం, బాణోతు బాలాజీ, మెరుగు సత్యనారాయణ, డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఎంబీబీఎస్ సీటు


షేక్ షఫియా

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలోని టాలెంట్ స్కూల్ విద్యార్థిని షేక్ షఫియా కౌశర్ మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. పట్టణంలోని మసీద్‌రోడ్‌కు చెందిన జాకీర్ అహ్మద్ కుమార్తె షఫియా కౌశర్ నీట్‌లో 8,609 ర్యాంక్‌తో మెడికల్ సీటు సాధించటం పట్ల పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, ఉపాధ్యాయులు శంకర్ అభినందనలు తెలిపారు.

రైతులపై కేసులు ఎత్తివేయాలి

చింతకాని: నాగపూర్–అమరావతి భూ నిర్వాసితులైన మండల పరిధిలోని కొదుమూరు గ్రామానికి చెందిన ముగ్గురు రైతులపై జాతీయ రహదారి అధికారులు పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని సీపీఎం మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడగా వత్సవాయి జానికిరాములు, నన్నక కృష్ణమూర్తి, రాచబంటి రాము, దేశబోయిన ఉపేందర్, మాదినేని రవి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆశలకు కనీస వేతనం చెల్లించాలి


మధిర: వినతిపత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు


వైరా: ధర్నా చేస్తున్న ఆశలు

మధిర: ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించి, తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వెంకటేష్‌కు ఆశ కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం నరసింహారావు, ఆశ కార్యకర్తలు భారతి, లీల, పద్మ, సుజాత, అరుణ పాల్గొన్నారు.

వైరా: ఆశల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయు పట్టణ కార్యదర్శి అనుమోలు రామారావు, జిల్లా నాయకుడు తోట నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆశా కార్యకర్తలు స్థానిక పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహించి వైద్యాధికారి ఉదయ శ్రీకి వినతి పత్రం అందజేశారు. ఆశాలు శైలజ, ఆదిలక్ష్మి, రేణుక, మహేశ్వరి, దీప, నాగేంద్ర లీలాపుష్ప, నాగమ్మ, ఆదికుమారి, ఇమాంబీ, సుజాత, అమృత, రజిని తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు: స్థానిక ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం ఎదుట ఆశాకార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఆశా కార్యకర్తలు బాణోతు అమల, అనురాధ, లక్ష్మీ, రిజత, భవాని, మౌనిక, ప్రశాంతి, విజయ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయడమే లక్ష్యం


మాట్లాడుతున్న మదన్‌లాల్

కొణిజర్ల: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రిని చేయడమే ప్రతీ కార్యకర్త ముందున్న లక్ష్యమని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ అన్నారు. సోమవారం రాత్రి కొణిజర్లలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వై చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు.

వైద్యశిబిరం

పెనుబల్లి: లంకాసాగర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పెనుబల్లిలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్యులు సీహెచ్ కిరణ్‌కుమార్ వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. జ్వర పీడితుల నుండి రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌లకు పంపినట్లు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది 6 బృందాలుగా ఏర్పడి మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ కిరణ్‌కుమార్, హెచ్ఎస్ నాగేశ్వరరావు, ప్రకాశ్‌రావు, పొట్టిమ్మ, ఏఎన్ఎం వరలక్ష్మి, రాణి, కృష్ణకుమారి, రవికుమార్, ఆశలు పాల్గొన్నారు.

వేధింపుల కేసు నమోదు

కల్లూరు రూరల్: తన భర్త వేధింపులకు గురిచేస్తున్నాడని ఖాన్ ఖాన్ పేటకు చెందిన భూక్యా వాణి మంగళవారం సాయంత్రం కల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూక్యావాణి భర్త భూక్యరవి, ఆడపడుచు పద్మ, మరిది రమేష్ తనను వేధింపులకు గురిచేస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రఘు తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న వైరా ఎమ్మెల్యే రాములునాయక్

కారేపల్లి: బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే తలమానికంగా మారాయని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాత కమలాపురం, కొత్త కమలాపురం గ్రామంలో ఎమ్మెల్యే రాములు నాయక్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడోసారి కేసీఆర్‌ను సీఎంను చేయాలని, అప్పుడే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందన్నారు. అనంతరం పాత కమలాపురంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలతో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు శకుంతల, మండలాధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు గుగులోతు పద్మామంగ్యా, వట్టం ఉమారాణి, ఎంపీటీసీ దరావత్ పాండ్యానాయక్, ఉప సర్పంచ్ మండెపూడి కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైఎస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, అజ్మీర వీరన్న, బాణోతు కుమార్, మాలోతు కిషోర్, ఎండీ హనీఫ్, షేక్ షఫీ, జూపల్లి రాము, గౌస్‌పాషా, రాంకిషోర్, రఘు, తొగర శ్రీను పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవండి..


బహుమతులు అందజేస్తున్న ఉమామహేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత లక్ష్యంతో చదవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక గుడిపాడు రోడ్డులోని శ్రీనారాయణ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎన్‌సీహెచ్ రామకృష్ణమాచార్యులు, ప్రిన్సిపాల్ రాజశేఖర్, వంశీవినయ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దాసరి కృష్ణారెడ్డి, డైరెక్టర్ వనమారెడ్డి మధుసూదన్‌రెడ్డి, నవకుమార్, రాగం శ్రీను పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరావు

తల్లాడ: మండలంలో తాగు నీటి ఎద్దడి నివారణపై దృష్టి సారించాలని ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తల్లాడ బస్టాండ్‌లోకి డ్రెయినేజీ రాకుండా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్‌కు వెనుక వైపు కూడా గేటు ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ దగ్గుల రఘుపతిరెడ్డి కోరారు. ఎంపీడీఓ కె.శ్రీదేవి మాట్లాడుతూ.. గ్రామాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారి రత్న మనోహర్, విద్యుత్ ఏఈలు రాజేష్, సుందర్ కుమార్, ఏఓ తాజుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సింధూజ, మిషన్ భగీరథ ఏఈ నితిన్, ఎక్సైజ్ ఎస్సై మమత, ఎస్ఎస్‌పీ ఏఈ శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ జేఈ అశోక్ పాల్గొన్నారు.

పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

తల్లాడ: రైతులు సహకారం సంఘంలో తీసుకున్న పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి అన్నారు. కుర్నవల్లి సొసైటీ పరిధిలోని రైతులకు మంగళవారం రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొసైటీలోని 20 మంది రైతులకు రూ.16.82 లక్షలు పంట రుణాలుగా అందజేస్తున్నట్లు తెలిపారు. డీసీసీబీ తల్లాడ బ్రాంచ్ మేనేజర్ రమ్య, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సీఈఓ ఒగ్గు నరసింహారెడ్డి, నాబార్డ్ కౌన్సిలర్ మురళి పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహించాలి

పెనుబల్లి: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చెలికాని రాజబాబు సూచించారు. మంగళవారం పార్టీ యూత్ అధ్యక్షుడు బొర్రా రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా పార్టీ ప్రచారం ఏ విధంగా నిర్వహించాలో సూచించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ హుస్సేన్ నాయక్, నాయకులు వడ్లమూడి కృష్ణయ్య, వంగా ప్రసాద్, చింతల దేవేంద్రబాబు, బొర్రా బాబు, చెక్కిలాల కనకరాజు, యలమంచిలి సాయి, సీతారాములు, కె.వెంకటేశ్వరరావు, నరసింహారావు, కూరపాటి కృష్ణ, అన్నపురెడ్డి లక్ష్మయ్య, వేముల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ రైతుకు సన్మానం

ఏన్కూరు: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ నుంచి అభ్యుదయ రైతు పురస్కారం పొందిన హిమామ్‌నగర్‌కు చెందిన వెనిగండ్ల శ్రీహరికి స్థానిక రైతువేదికలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. నాయకులు బాణోతు సురేష్‌నాయక్, మేడ ధర్మారావు, తాళ్లూరి అప్పారావు, మాదినేని లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం..


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సత్తుపల్లి: సనాతన ధర్మాలపై అవహేళనగా మాట్లాడి తమిళనాడు ఎమ్మెల్యే, సినీ నటుడు ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మను బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక రింగ్‌సెంటర్‌లో మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరావు మాట్లాడుతూ... వసుదైక కుటుంబంలా జీవించే ఈ భారతదేశ సాంప్రదాయాలను ప్రపంచ దేశాలు ఆచరిస్తున్నాయని, సనాతన ధర్మాలను హిందూ సాంప్రదాయాలను దూషించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, నాగస్వామి, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, నరేష్, నర్సింహారావు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

బోనకల్: ఎన్నికలు సమీపిస్తున్నందున రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నిబంధనలు పాటించాలని మధిర సీఐ జే.వసంతకుమార్ అన్నారు. బోనకల్ పోలీస్‌స్టేషన్‌లో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత ఎన్నికలు నిర్వహించుకునేలా సహకరించాలన్నారు. ఎస్సై సాయికుమార్, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాలు పెంచాలి

ఎర్రుపాలెం: ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవాలు జరిగేలా గ్రామాల్లోని గర్భిణులకు తగిన అవగాహన కల్పించాలని వైద్యాధికారి వీరబాబు అన్నారు. మంగళవారం మండలంలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీలో ఆశా డే సందర్భంగా నవజాతా శిశువుల సంరక్షణకు గృహ సందర్శన సందర్భంలో ఆశలు అవగాహన కల్పించడం కోసం కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


కల్లూరు రూరల్: మాట్లాడుతున్న సీడీపీఓ


వేంసూరు: అడసర్లపాడులో ర్యాలీ

కల్లూరు రూరల్: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని కల్లూరు ఐసీడీఎస్, సీడీపీఓ కృష్ణకుమారి అన్నారు. చంద్రుపట్లలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ కృష్ణకుమారి, ఏసీడీపీఓ రత్న, సూపర్‌వైజర్ సుజాతలను అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా సత్కరించారు. అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, జ్యోతి, పుష్ప, రాధా, కరుణ, పద్మ, రేవతి, యశోద పాల్గొన్నారు.

వేంసూరు: మండల పరిధిలోని అడసర్లపాడులో సూపర్‌వైజర్ భవాని ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రాధాన్యత వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ పద్మా, నిర్మల, వెంకటమ్మ, విజయకుమారి, మధురవాణీ పాల్గొన్నారు.